మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శుక్రవారం 14 జూన్ 2024 పేజీలు 8

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతుల

# పనులు పూర్తి చెయ్యాలి

**- ఆర్టీవో కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాలల పురోగతిపై సమీక్ష**
**- జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్**



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించడంతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత నాణ్యమైన విద్య అందుతుందని కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు గురువారం ఉప్పునుంతల మండల కేంద్రంలోని బాలుర ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ముందుగా బాలుర ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి విద్యార్థుల గణితంలో విద్యార్థుల ప్రతిభను పరిశీలించి అభినందించారు అమ్మ ఆదర్శ పాఠశాల విడుదలైన నిధులతో చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు అదేవిధంగా గతంలో మన ఊరు మనబడి ద్వారా చేపట్టాల్సిన పెయింటింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు ఉప్పునుంతల మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఎంపిక చేసిన 33 పాఠశాలలకు ఒక్కో పాఠశాలకు లక్ష రూపాయల చొప్పున పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు మరమ్మత్తులకు సంబంధించిన నివేదికలను వెంటనే సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు అనంతరం అచ్చంపేట ఆర్టీవో కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాలల పురోగతిపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాలల ఎంపిక చేసిన 56 పాఠశాలలను క్షేత్ర స్థాయిలో సందర్శించి ఒక్కో పాఠశాలకు లక్ష రూపాయల చొప్పున అవసరమైన మౌలిక వసతుల పనులను గుర్తించి నివేదికను వెంటనే సమర్పించాలని అధికారులకు సూచించారు.కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డిఓ మాదవి, ఎంపీడీవో బాలచంద్ర సుజన్,యంఈఓ రామారావు . లక్ష్మీపతి. ఇంజనీరింగ్ అధికారులు తదితరులు ఉన్నారు



# గోపాన్‌పేటలో ఇసుక మాఫియా..!


ఫైల్ ఫోటో

**- పగలు ఎడ్ల బండ్లతో డంపులు.... రాత్రివేళలో ట్రాక్టర్లతో అక్రమ రవాణా**
**- ఆత్మకూరు, కొత్తకోట, మదనాపురం చుట్టుపక్కల గ్రామాలకు తరలిస్తున్న ట్రాక్టర్ యజమానులు**
**- అధికారుల కనుసైగలలోనే జరుగుతున్నట్లు ఆరోపణలు ?**

**మదనాపురం, మేజర్ న్యూస్ :** గోపాన్‌పేట గ్రామంలో ఇసుక మాఫియా రెచ్చిపోతుంది. పగలు కొత్తపల్లి వాగు నుండి ఎద్దుల బండ్లతో అక్రమంగా ఇసుకను తరలించి గోపాన్‌పేట గ్రామ శివారులో డంపులు చేస్తున్నారు. రాత్రివేళలో ఇసుకను ఆత్మకూరు, కొత్తకోట, మదనాపురం చుట్టుపక్కల గ్రామాలకు అక్రమంగా రవాణా చేస్తు అటు పోలీసులకు, ఇటు రెవెన్యూ సిబ్బందికి ఇసుక మాఫియా సవాల్ విసుతుంది. తమను ఎవరు ఏమీ చేయలేరన్న ధీమాతో గోపాన్‌పేట శివారులో ప్రతి రోజు వందలకొద్ది ట్రాక్టర్ల ఇసుకను డంపు చేసి రాత్రి సమయంలో తరలించడం పరిపాటిగా మారింది. మండల పరిధిలోని అధికారుల కనుసైగలలోనే ఇసుక అక్రమ దందా వ్యవహారం కొన సాగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ ఇసుక దందా పై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో ఎస్ఐ శేఖర్, తహసీల్దార్ అబ్రహం లింకన్ కు గోపాన్ పేట శివారులో ఇసుక డంపులు ఉన్నట్లు సమాచారం ఇచ్చారు. బుధవారం గోపాన్‌పేట శివారులో డంపు చేసిన 114 ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేసి, ఇసుక భద్రతను తహసీల్దార్ అబ్రహం లింకన్ ఎస్ఐ శేఖర్‌కు అప్పగిం చారు. ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామనితహసీల్దార్, ఎస్ఐ తెలిపారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ప్రతి చేనుకు సాగునీరు అందిస్తాం
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమం పనిచేస్తుంది
- ప్రకృతి సహకరించడంతోనే నీటి విడుదల
- కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల
- దేవరకద్ర, మక్తల్ ఎమ్మెల్యేలు జిఎంఆర్, వాకిటి శ్రీహరి



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని దేవరకద్ర, మక్తల్ ఎమ్మెల్యేలు జి మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి అన్నారు.గురువారం మండల పరిధిలోని ఉంద్యాల ఫేజ్ -1 నుంచి కోయిల్ సాగర్ కు సాగునీటిని జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి తో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్నారన్నారు. ప్రకృతి సహకరించడంతో ముందస్తుగా వర్షాలు కురవడంతో జూరాలకు వరద నీరు రాకతో ఉంద్యాల పేజ్-1 నుంచి కాలువలు ద్వారా పర్దిపూర్ రిజర్వాయర్‌తో పాటు కోయిల్ సాగర్ ప్రాజెక్టును నింపి గొలుసుకట్టు కాలువల ద్వారా చెరువుల నింపి ప్రతి చేనుకు సాగునీరు అందిస్తామన్నారు.కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు, కాలువల మిగతా 2లో



# బాధ్యతాయుతంగా పని చేయాలి

**- మత్స్యశాఖ అధికారులు గైర్హాజర్ పై ఆగ్రహం**
**- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఎమ్మెల్యే మెగా రెడ్డి**



**గోపాలపేట మేజర్ న్యూస :** అధికారులు బాధ్యతయుతంగా పనిచేసినప్పుడే ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు అందుతాయని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీపీ సంధ్య అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయము విద్య వైద్యం ఇరిగేషన్ విద్యుత్ పథకాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని అందుకు అనుగుణంగా మనమందరం బాధ్యతగా పనిచేయాలని కోరారు ఈ ప్రాంతంలోనే చదువుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాబట్టి సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్తే అర్థం చేసుకొని పనులకు ప్రత్యేక చొరవ తీసుకొని అభివృద్ధికి కృషి చేస్తారని గుర్తు చేశారు అన్ని శాఖల అభివృద్ధి పనుల పైన అధికారులతో సమీక్ష నిర్వహించారు ప్రతి అంశాన్ని శ్రద్ధగా విని పనుల గురించి వివరించారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్య వైద్యం వ్యవసాయం పశుపోషణ సాగునీరు మిగతా 2లో

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)



ద్వారా సాగినీరు అందుతుందని గత ప్రభుత్వం జిల్లాలో ఎక్కడ కూడా ఒక్క ప్రాజెక్టు నిర్మించలేదని వారు విమర్శించారు కాంగ్రెస్ పార్టీ నిర్మించిన ప్రాజెక్టుల వద్ద పూలు చల్లారే తప్ప రైతులపై ప్రేమ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభం రోజే విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందించమన్నారు. కాంటాక్ట్ పద్ధతిని మార్చి మహిళా సంఘాలకు విద్యార్థుల దుస్తులు తయారీ ఇవ్వడం ప్రభుత్వ చిత్తశుద్ధిని గుర్తించాలన్నారు. ఉంద్యాల పేజ్ -1లో ఒక పంపు ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ పంపు నుంచి 315 క్యూసెక్కుల నీటిని కాలువల ద్వారా కోయిల్ సాగర్ కు వదులుతున్నట్టు ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా పని చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



చాలా అవసరం అని దీనికోసం అధికారులు శ్రద్ధగా పని చేయాలని వివరించారు ప్రభుత్వ పాఠశాలలలోమౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం సమయపాలన పాటించాలని అధికారులకు సూచించారు వ్యవసాయం లో అధికారులు రైతులకు అందుబాటులో ఉండి తగు సూచనలు చేయాలని తెలిపారు వ్యవసాయంతో పాటు పశుపోషణ కూడా ఎంతో అవసరమని అన్నారు హార్టికల్చర్ అధికారులు పట్టణ ప్రాంతాల్లో కూరగాయల సాగు వంటి పంటలపై తగు సూచనలు చేసి అభివృద్ధి చేయాలని తెలిపారు. ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల బి ఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పట్టణాలు పల్లెలు అస్తవ్యస్తంగా మారాయని నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో మనమందరం సమిష్టిగా సహాయ సహకారాలతో ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుంటూ వెళ్దామని అన్నారు పనులు చేసిన కాంట్రాక్టర్లకు కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని కూడా ఒక్కొక్కటిగా అందిస్తున్నామని తెలిపారు ప్రభుత్వ పాలనను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని ఆయన వివరించారు మహిళా సంఘాల బలోపేతాన్ని దృష్టిలో ఉంచుకొని పాఠశాలల విద్యార్థులకు దుస్తులను అందించే అవకాశం కల్పించిందని ఆయన అన్నారు పార్టీలకతీతంగా అందరం కలిసి ముందుకెళ్తే నియోజకవర్గం అభివృద్ధి అతి త్వరలో సాధిస్తామని పేర్కొన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి ప్రసంగించారు సర్వసభ సమావేశానికి మత్స్యశాఖ అధికారులు గైర్హాజర్ కావడంతో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు మండలంలోని ప్రజా ప్రతినిధులు జడ్పిటిసి ఎంపీ ఎంపిటిసి లకు శాలువా తో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మందా భార్గవి ఎంపీడీవో శంకర్ తహసిల్దార్ శ్రీనివాసులు సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్ వైసీపీ చంద్రశేఖర్ మిషన్ భగీరథ ఈ ఈ మెగా రెడ్డి అన్ని శాఖల అధికారులు ఉన్నారు

## రైస్ మిల్లులలో రెవెన్యూ అధికారుల తనిఖీలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకుర్తి మండల పరిధిలో ఉన్న రైస్ మిల్లులను గురువారం ఆర్డీఓ శ్రీను నాయక్, తహసిల్దార్ ఇబ్రహీం ఆకస్మిక తనిఖీ చేశారు. ధాన్యం నిల్వలను పరిశీలించారు, సీఎంఆర్ ఎంత అలర్ట్ అయింది, అందులో ఎంత ప్రభుత్వానికి అప్పగించారనే విషయాలను అధికారులు మిల్లర్ల ను అడిగి తెలుసుకున్నారు, పెండింగ్లో ఉన్న సీఎంఆర్‌ను వెంటనే ఇవ్వాలని అధికారులు మిల్లర్ల కు ఆదేశించారు, నిబంధన ప్రకారం మిల్లులను నడపాలని, ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు, వారి వెంట రెవెన్యూ సిబ్బంది, మిల్లర్‌లు తదితరులు ఉన్నారు.

# జిల్లాలో విద్యా వ్యవస్థను పటిష్ట పరుద్దాం

### - నిరుపేద విద్యార్థులకు సహకారం అందిద్దాం - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లాలో విద్యావ్యవస్థను పటిష్టపరచుకుందామని, జిల్లాలోని నిరుపేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించి ఉత్తమ విద్యాను అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని కస్తూర్బా విద్యాలయాల ప్రత్యేక అధికారులకు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ లు జిల్లా విద్యాధికారులతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కావలసిన నివేదికలను తయారు చేసి ఇవ్వాలని అధికారులకు ఆయన సూచించారు. పాఠశాలలో విద్యను అభ్యసించేందుకు చాలామంది విద్యార్థులు అభ్యర్థనలు తీసుకువస్తున్నారని, అలాంటి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని జిల్లా పరిధిలోని పాఠశాలలో, కళాశాలలో వారికి విద్యను అభ్యసించేందుకు అవకాశం కల్పించాలని , అందుకు సంబంధించిన అనుమతులు తాను తీసుకువస్తానని ఎమ్మెల్యే వారికి సూచించారు. ప్రతి ఒక్కరు నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పూర్తిస్థాయిలో విద్యావ్యవస్థను పటిష్టపరిచేందుకు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

## విద్యుత్ అధికారులతో సమావేశం జడ్పీ చైర్పర్సన్ సరిత, మునిసిపల్ చైర్మన్ బి ఎస్ కేశవ్



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరిత క్యాంప్ కార్యాలయంలో విద్యుత్ జిల్లా అధికారులతో జెడ్పి చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య మరియు మున్సిపల్ చైర్మన్ బి.ఎస్. కేశవ్ రివ్యూ చేశారు. గత కొంతకాలంగా వార్డ్ లలో,గ్రామాలలో విద్యుత్ అంతరాయం వస్తుందని ప్రజలు తమ దృష్టికి నేరుగా, ఫోనుల ద్వారా సమాచారం రావడంతో విద్యుత్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యుత్ ఎస్ఈ,డీఈ,ఏఈ లతో వారు మాట్లాడుతూ ఇటీవల పలు చోట్ల విద్యుత్తు సరఫరా నిలిపేసిన సంఘటనలపై విద్యుత్తుశాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ అధికారులపై మండిపడ్డారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు, విద్యుత్తుపై దుష్ప్రచారం చేసేందుకు కొందరు కుట్రలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. అటువంటి అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని జెడ్పి చైర్ పర్సన్, మున్సిపల్ చైర్మన్ హెచ్చరించారు. సాంకేతిక, ప్రకృతిపరమైన కారణాలు మినహా ఉద్దేశపూర్వకంగా ఎవరైనా కోతలకు కారణమైతే వారిపై చర్యలు తీసుకోవాలని, నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని అధికారులకు ఆదేశించినారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో గృహలక్ష్మి పథకంలో భాగంగా ఇంటింటికీ ఉచిత విద్యుత్ జీరో బిల్లులు అమలు చేయాలని,ఎవరికైనా జీరో బిల్లులు రాని పక్షంలో గ్రామీణప్రాంతాలలోని లబ్ధిదారులు మండల ఎంపిడిఓ కార్యాలయంలో, మున్సిపాలిటీకి చెందిన వార్డ్ ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని తెలపాలని అధికారులకు సూచించారు.

# సిరుసనగండ్ల దేవాలయ భూమి సర్వే



**చారకొండ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సిరుసనగండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి సంబంధించిన సర్వే నెంబరు 327, 328 లలో గురువారం ఆలయ చైర్మన్ డేరం రామశర్మ తో కలిసి సర్వే అధికారులు సర్వే చేసి ఆలయ భూమికి హద్దులను సరిచూశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ డేరం రామశర్మ మాట్లాడుతూ సీతారామచంద్రస్వామి దేవాలయ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కొంతమంది ఇండ్లు దుకాణాలను నిర్మాణాలు చేపట్టారని అన్నారు. అక్రమ నిర్మాణాలపై హైకోర్టును ఆశ్రయించానని తెలిపారు. హైకోర్టు నుంచి వచ్చిన నోటీసులను అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారికి మార్చి నెలలో నోటీసులు అందజేయడం జరిగిందని అన్నారు. అక్రమ నిర్మాణదారులు ఇండ్లు దుకాణాలను కాలి చేయడానికి మాకు రెండు నెలల సమయం కావాలని అడిగారని ఆ సమయం కూడా అయిపోవడంతో ఇంకా కాలి చేయడం లేదని అన్నారు . వారికి రెండు మూడు రోజుల్లో నోటీసులు ఇచ్చి ఈ నెల చివరిలో వాటిని తొలగిస్తామని ఆలయ చైర్మన్ డేరం రామశర్మ తెలిపారు . కార్యక్రమంలో ఆలయ ఈఓ ఆంజనేయులు ,మాజీ ఈవో మల్లెల రఘు ,ఆలయ మేనేజర్ నిరంజన్ పాల్గొన్నారు.

## ఆంక్షల రుణమాఫీ కాకుండా అందరికీ రుణమాఫీ వర్తించేలా చూడాలి

### - రాష్ట్ర ప్రభుత్వం మీరు ప్రకటించిన రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

### - తెలంగాణ ఉద్యమ నాయకులు రుద్రసముద్రం రామలింగం



**మక్తల్ మేజర్ న్యూస్** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ పంట రుణమాఫీ గతంలో రాజశేఖర్ రెడ్డి కెసిఆర్ ప్రభుత్వం చేసిన విధంగానే రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేసే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పేద మధ్యతరగతి కుటుంబాల్లో ఉన్న రైతులందరికీ రుణమాఫీ వెంటనే చేయాలని రామలింగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వం ఆంక్షలు పెట్టాలని చూస్తే రైతుల రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తారని రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు ఎంతమందికైతే బ్యాంకుల ద్వారా లెక్కలు తీసుకొని రైతు రుణమాఫీ చేస్తామని చెప్పారు అంతమందికి రుణమాఫీ చేయాల్సిందేనని రామలింగం అన్నారు ఇప్పుడు కొత్తగా గవర్నమెంట్ టాక్స్ కట్టే వాళ్ళు ఇన్కమ్ టాక్స్ కట్టేవాళ్లకు రుణమాఫీ వర్తించదని మెలిక పెట్టడం వారి ప్రభుత్వానికి మంచిది కాదని ఏదైతే రాష్ట్రంలో ఉన్న రైతులకు రైతు భరోసా వెంటనే విడుదల చేసి రైతుల ఆదుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో అధికార పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో మరో సారి గుణపాఠం ఓటమి తప్పదు అని ఆయన హెచ్చరించారు

# మోధి తొలి సంతకంపై కిసాన్ మోర్చా హర్షం

## - మోధి చిత్రపటానికి పాలాభిషేకం



**జడ్చర్ల మేజర్ న్యూస్:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రధాన మంత్రిగా 3వసారి బాధ్యతలు చేపట్టి పీఎం కిసాన్ సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ రైతుల పక్షపాతిగా మొదటి సంతకం ఫైలుపై చేయడం పట్ల బీజేపీ పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం అయింది. రాష్ట్ర ఉపాధ్యక్షులు యంబి బాలకృష్ణ ఆధ్వర్యంలో గురువారం జడ్చర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు యం.బి. బాలకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి బుక్క నవీన్, జిల్లా ఉపాధ్యక్షుడు మురళి, రాపోతుల శ్రీనువాస్ గౌడ్, ఎడ్ల బాలవర్ధన్ గౌడ్, పట్టన అధ్యక్షులు సామల నాగరాజు, ఎడ్ల శ్రీనివాస్ గౌడ్, నడిమింటి శ్రీనివాస్, ఎద్దుల శేకర్ రెడ్డి, గంజి రాం చంద్రయ్య, ఆకుల ప్రవీణ్, అమర్‌నాథ్ గౌడ్, నాగసాల శ్రీనివాస్‌రెడ్డి, జగదీశ్, క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

# గుండెపోటుతో వార్డెన్ షరీఫ్ మృతి

## - నివాళులర్పించిన జిల్లెల చిన్నారెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో 7వ వార్డుకు చెందిన వార్డెన్ షరీఫ్ గుండెపోటుతో మృతి చెందాడు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి వార్డెన్ షరీఫ్ పూలమాల వేసి నివాళులర్పించారు. చిన్నారెడ్డి మృతుని కుటుంబసభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. ఆయన వెంట కదిరే రాములు యాదవ్, కోట్ల రవి, నందిమల్ల యాదయ్య, వేణాచారి, అనీస్, దివాకర్, ప్రవీణ్ రెడ్డి, గడ్డం వినోద్,రాము, రాంబాబు, నవీన్, దిలీప్, చరణ్ తదితరులు ఉన్నారు.

# ఏఎంఓ ఆధ్వర్యంలో రాష్ట్ర గీతం ఆలాపన

**పాలమూరు మేజర్‌న్యూస్:** జిల్లా విద్యాశాఖ ఏఎంఓ (అకాడమీక్ మనిటర్ ఆఫీసర్) దుంకుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ రోడ్డు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు గురువారం రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రార్థన సమయంలో విద్యార్థుల చేత నూతన రాష్ట్ర గీతమైన జయ జయహే తెలంగాణను ప్రార్థన అసెంబ్లీలో కచ్చితంగా పాడించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం వడ్డించాలని సూచించారు.



# మిషన్ భగీరథ నల్ల కలెక్షన్లు సర్వే

**దామరగిద్ద మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలం లోని ఆన్నసాగర్ గ్రామంలో గురువారం మిషన్ భగీరథ నల్ల ఇంటింటి సర్వే గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి చేశారు. గ్రామం లో ఇంతవరకు 465 నల్ల కలెక్షన్లు ఇవ్వగా ఇంకా 15 కొత్త కనెక్షల కోసం వచ్చినట్లు అట్టి వివరాలు మిషన్ భగీరథ యాప్‌లో అప్లోడ్ చేయడం జరిగిందని గ్రామ పంచాయతి కార్యదర్శి మహిపాల్ తెలియజేశారు.



# ఆశా వర్కర్స్‌కు నష్టం కలిగించే ఎగ్జామ్ పెట్టే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

## - సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



**వనపర్తిటౌన్, మేజర్‌న్యూస్:** ఆశా వర్కర్స్‌కు నష్టం కలిగించే ఎగ్జామ్ పెట్టే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బుచ్చమ్మ అధ్యక్షతన మర్రికుంట మెయిన్ రోడ్డు నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మండ్ల రాజు, పుట్ట ఆంజనేయులు, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుచ్చమ్మ సునీతలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 33 సంవత్సరాలుగా మైదాన ప్రాంతంలో గత 19 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారని, ప్రారంభం నుండి ఇప్పటి వరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్లు పొందారని, రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్లైన్ పని చేయడం, బిపి, షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నారని అన్నారు. వీటితో పాటు గర్భిణీ, బాలింతలు చిన్న పిల్లలకు ఇతర ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని, కరోనా మహమ్మారి కాలంలో కరోనా నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. (డబ్ల్యూహెచ్ఓ) ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశా వర్కర్లకు అవార్డును కూడా ప్రకటించిందన్నారు. ఇన్ని పనులు నిర్వహిస్తూ ఇంత సీనియారిటీ ఉన్న ఆశా వర్కర్లకు మళ్లీ కొత్తగా ఎగ్జామ్ నిర్వహించి కొత్తగా ఆశల జ్ఞాపకశక్తిని మళ్లీ నిరూపించుకోవాలని చెప్పడం సమంజసం కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే నిర్ణయం ముందుకు తెచ్చి అమలు చేయాలని చూసిందని ,ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆశలు పెద్ద ఎత్తున పోరాటాలు చేశారని, దీంతో ప్రభుత్వం వెనికి తగ్గి 2023 జూన్ 5న జరిగిన ఆశల టెలి కాన్ఫరెన్స్ సమావేశంలో మాజీ హెల్త్ మినిస్టర్ హరీష్ రావు ఆశల ఎగ్జామ్ రద్దు చేస్తున్నామని ప్రకటించారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం అనేక హామీలతో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆశలకు మళ్లీ కొత్త సమస్యలు తేవడం న్యాయం కాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆశల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, ఎన్నికల అనంతరం ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశలకు ఇస్తున్న పారితోషకాలను 18 వేలకు పెంచి ఫిక్స్ వేతనంగా నిర్ణయించాలని కోరారు. గతంలో ఇచ్చినట్టు ఆశలకు ప్రతినెల రెండవ తేదీన పారితోషికాలు చెల్లించాలని అన్నారు. అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించిన ఆశలకు డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. టెన్త్, ఓపెన్ టెన్త్ ,ఇంటర్, ఓపెనింగ్ ఇంటర్, డిగ్రీ ,టెట్ ,గ్రూపు 1, 2 తదితర ఎగ్జామ్స్ సందర్భంగా ఆశలకు వేస్తున్న డ్యూటీలకు డబ్బులు చెల్లించాలని, ఆశాలకు పని భారం తగ్గించాలని, అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే టిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు ఆర్ ఎన్ రమేష్, సూర్యవంశం రాము, సిఐటియు జిల్లా నాయకులు ఎన్ రాములు, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు భాగ్య, దేవమ్మ, లక్ష్మీదేవి, శ్యామల, అనిత, ఇందిరా, అనసూయ ,కల్పన, జ్యోతి, అరుణ, రాధా,14 మండలాల ఆశ వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిట్లం కుంట పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం



**పదర, మేజర్‌న్యూస్ :** పదర మండల పరిధిలోని చిట్లం కుంట ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం నాడు హరిత ఫౌండేషన్, రోటరీ క్లబ్ సైబరాబాద్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో 80 వేల వ్యయంతో విద్యార్థులకు మంచినీళ్ల కోసం ఆరో ప్లాంటును హరిత ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ పని రాజ్, రోటరీ క్లబ్ ప్రతినిధి విజయ్ కుమార్ ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు మంచినీళ్లు అందించాలనే ఉద్దేశంతో ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు జరిగిందని వారు తెలిపారు, పాఠశాలల్లో ఏర్పాటు చేయడం కోసం సహకరిస్తామని వారన్నారు, అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతిలాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులు చదువుకుంటున్నారని వారికి స్వచ్ఛమైన మంచినీళ్లు అందించడం కోసం ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుచేసిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు లాల్ సింగ్, మండల ప్రధాన కార్యదర్శి నిరంజన్, ఉపాధ్యాయులు కృష్ణవేణి, గోవింద్, శాంతి, పరశురాం, గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పట్టణంలో 9వ వార్డు మర్రి కుంటకు చెందిన బంగారి అనారోగ్యం నిమిత్తం మృతి చెందాడు. ఈ విషయాన్ని కౌన్సిలర్ భాషనాయక్, చీర్ల అంజిలు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మృతుని దహన సంస్కారాల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, కౌన్సిలర్ లక్ష్మీ రవి యాదవ్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, రాములు, అంజి సాగర్ లు బంగారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు.


**తెలంగాణా ప్రభుత్వం**
**షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ**

ఆర్సీ.నెం.ఎ3/09/2024. తేదీ. 13.06.2024

**టెండర్ నోటీసు**

కింది ఆహార పదార్థాలు అంటే కిరణం వస్తువులు & ఆహార పదార్థాలు, పాలు, పండ్లు, కూరగాయలు, గుడ్లు మరియు చికెన్‌ని ఎస్సి, బిసి ప్రభుత్వ హాస్టళ్లకు సరఫరా చేయడానికి ప్రముఖ సంస్థల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానించబడ్డాయి. 2024-25 సంవత్సరానికి ఈ జోగులాంబ గద్వాల్ జిల్లాలో ఎస్సి & బీసీ హాస్టళ్లు. టెండర్ షెడ్యూల్‌లను 14.06.2024 నుండి 20.06.2024 వరకు జిల్లా కార్యాలయం నుండి ఉదయం 11.00 నుండి సాయంత్రం 4.00 వరకు కార్యాలయ వేళల్లో వ్యక్తిగతంగా పొందవచ్చు. ఎస్సి డెవలప్‌మెంట్ ఆఫీసర్ (ఎస్సిడిడి), జోగులాంబ గద్వాల్ జిల్లాకు అనుకూలంగా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో రూ.3000/- (వాపసు ఇవ్వబడని) చెల్లింపుపై. ఎస్సీ అభివృద్ధి అధికారి, (ఎస్సిడిడి), జోగులాంబ గద్వాల్. కలెక్టర్ (ఎస్సిడిడి), జోగులాంబ గద్వాల్‌తో పాటు అవసరమైన ఈఎండి మరియు అవసరమైన పత్రాలు 14.06.2024 నుండి 20.06.2024 మధ్యాహ్నం 2.00 గంటల వరకు జిల్లా కార్యాలయంలో అందుకుంటారు. ఎస్సీ అభివృద్ధి అధికారి (ఎస్సిడిడి), జోగులాంబ గద్వాల్. సీల్డ్ టెండర్లు 21.06.2024న మధ్యాహ్నం 3:00 గంటలకు ఏడీడీఎల్ కలెక్టర్ (ఆర్) ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ ద్వారా తెరవబడతాయి. కలెక్టర్(ఆర్)/ఛైర్మన్, జిల్లా. కొనుగోలు కమిటీ, జోగులాంబ గద్వాల్ కమిటీ సభ్యులు, టెండర్లు మరియు వారి అధీకృత ప్రతినిధి సమక్షంలో. ఏడీడీఎల్.కలెక్టర్, జిల్లా. ఎటువంటి కారణాలు చూపకుండానే ఏదైనా టెండర్ (ఎస్)ని ఆమోదించే లేదా తిరస్కరించే హక్కు కొనుగోలు కమిటీకి ఉంది.
అవసరమైన ఆహార పదార్థాలు కిరణం & ఆహార పదార్థాలు కిరాణా వస్తువులు, పాలు, పండ్లు, గుడ్లు, చికెన్ మరియు కూరగాయలు.

**అన్ని వివరాలు టెండర్ షెడ్యూల్ ఫారమ్‌లో పేర్కొనబడ్డాయి**

**గమనిక:** టెండర్‌లో పాల్గొనే సంస్థలు తప్పనిసరిగా నమూనాలను డిపిసి ముందు తీసుకురావాలి.

ఇట్లు: **ఏడీడీఎల్.కలెక్టర్(ఆర్)/ఛైర్మన్ (ఎస్సిడిడి),**
**కొనుగోలు కమిటీ, జోగులాంబ గద్వాల జిల్లా.**

## సీఎం రేవంత్ రెడ్డిను కలిసిన డాక్టర్ కేతూరి



**పానగల్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ కేతూరి వెంకటేష్ ముఖ్యమంత్రి నివాసంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని డాక్టర్ కేతూరి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రితో మాట్లాడుతూ తాను గత 23 సంవత్సరాలుగా విద్యార్థి దశ నుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేస్తూ వస్తున్నట్లు తెలిపారు, విద్యార్థి సంఘం నాయకుడిగా యువజన కాంగ్రెస్ నాయకుడిగా పని చేసినట్లు వివరించారు, పార్టీలో పలు పదవులు చేపట్టడం జరిగిందని రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్రలో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 150 రోజుల పాటు 4080 కిలోమటర్లు రాహుల్ గాంధీ వెంట అడుగులు వేస్తూ తన వంతు పాత్ర పోసించడ%శీ% జరిగిందని తెలిపారు, పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్న తనకు రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేసే విధంగా ప్రజా పాలనలో కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం కల్పించాలని కేతూరి వెంకటేష్ ముఖ్యమంత్రిని కోరారు.

## విద్యుత్ జీరో బిల్లులు రానివారు ఆందోళన చెందకండి : ఎంపీడీవో జానయ్య



**కృష్ణ మేజర్ న్యూస్ :** గృహజ్యోతి పథకంలో భాగంగా మండలంలోని ప్రజలకు విద్యుత్ జీరో బిల్లులు రాని వారు ఎవరు కూడా ఆందోళనకు గురికావద్దని ఎంపీడీవో జానయ్య తెలిపారు. గురువారం సూర్య దినపత్రికతో ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లోని చాలా మంది ప్రజలకు అర్హత ఉండి కూడా జీరో బిల్లులు రాక ఆఫీసుల చుట్టూ నిరంతరం తిరుగుతు ఇబ్బందుల పడవద్దని పేర్కొన్నారు. త్వరలో జీరో బీల్లులపై మార్గదర్శకాలు అందిస్తామని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మే నెల వరకు పెండింగ్ లో ఉన్న విద్యుత్ బిల్లులు తప్పనిసరిగా అందరూ చెల్లించాలన్నారు, జూన్ నెల నుండి జీరో బిల్లులు వస్తాయని తెలిపారు. అర్హత ఉండి 200 యూనిట్ల కంటే తక్కువ కరెంట్ వినియోగం ఉన్న వారు జీరో బిల్ అందక పోతే త్వరలో ప్రజాపాలన దరఖాస్తు ఎడిట్ ఆప్షన్ రాగానే సవరిస్తామని తెలిపారు. ప్రభుత్వ సూచనల మేరకు ఆయా గ్రామాల పంచాయతీ ఆధ్వర్యంలో చాటింపు వేయించి ప్రత్యేక కౌంటర్ లను ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అర్హులైన ప్రజలు ఎవరు భయపడవద్దని ఆయన సూచించారు. గురువారం వరకు 50పైగా విద్యుత్ జీరో బిల్లుల దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు.

## సయ్యద్ బాషా ఖద్రీ దర్గాను దర్శించుకున్న జడ్పీ చైర్ పర్సన్ సరిత



**గద్వాల మేజర్ న్యూస్** గద్వాల పట్టణంలోని 22వ వార్డ్ కౌన్సిలర్ నాగరాజు సయ్యద్ బాషా ఖద్రీ దర్గాను చేసిన సందర్భంగా దర్శించుకుని విందుకు హాజరైన జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత మరియు మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ తీర్ధప్రసాదాలు స్వీకరించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, కౌన్సిలర్లు నరహరి గౌడ్,మహేష్, టి.శ్రీనివాసులు, ఎల్లప్ప,నాగేంద్ర యాదవ్, డిటిడిసి నర్సింహులు, ఇసాక్, భాస్కర్ యాదవ్, కొటేష్, జనార్ధన్ రెడ్డి, తుమ్మల నర్సింహులు, రంజిత్ కుమార్,అల్వాల రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జయకృష్ణ, కొత్త గణేష్, హాస్పిటల్ శ్రీనివాస్ రెడ్డి,ఆనంద్ గౌడ్, బిల్డర్ రామకృష్ణ,గార్లపాడు మల్లేష్,కుర్వ శ్రీనివాసులు, ఓబులోనిపల్లి పరుశ,ఇసుక పరుశ తదితరులు ఉన్నారు.

## యాబై ఏళ్ళుగా ఖబ్జాలో ఉన్న భూమికి రక్షణ కల్పించాలని ధర్నా



**నవాబ్ పేట మేజర్‌న్యూస్:** తాము యాబై ఏళ్ల పాటు ఆ భూమి మీద ఖబ్జాలో ఉన్నామని తమతో పాటు వారు ఖబ్జాలో ఉన్న భూమికి రక్షణ కల్పించాలని స్థానిక రైతులు పుట్టి ఆంజనేయులు, శ్రీనివాస్ తమ కుటుంబ సభ్యులతో పాటు నవాబుపేట్ మండల కేంద్రంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు స్థానిక నాయకులు అమాయక రైతులమైన మమ్మల్ని ఖబ్జాలో ఉండకుండా పలు రకాల చర్యలకు పాల్పడుతున్నారని ఆందోళనకు గురవుతున్నామని అంటున్నారు. సంబందించిన అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆ రైతులకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి నర్సింహులు బంక వెంకటయ్య కోట్ల రాజేష్ దేవని ఆనంద్ తిరుపతయ్య శివ రాములు మైనోద్దీన్ బంక ఆంజనేయులు శివ కుమార్ లు కలిసి ఆ రైతులకు సంఘీభావం తెలిపారు. భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నించిన వారిపై,నాయకులపై,చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధిత రైతులకు రక్షణ కల్పించాలని ఆ శివారులో ఉన్న రైతులు అందరూ కలిసి న్యాయం చేయాలని ధర్నా చేయడం జరుగుతుంది అని అన్నారు.

## కారు అద్దాలు పగులగొట్టి నగదు దొంగతనం

### - పేటలో పెరుగుతున్న దొంగతనలంటూ స్థానికుల అవేదన



**నారాయణపేట, టౌన్ మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలో కారు కిటికీ అద్దాలు పగులగొట్టి రూ.3 లక్షలు దోచుకెళ్లిన దుండగులు, సారాఫ్ బజార్ దగ్గర గురువారం మిట్ట మధ్యాహ్నం పట్టపగలు నడిరోడ్డుపై జరిగిన ఈ ఘటన పేటలో సంచలనం సృష్టిస్తుంది. కోస్గి గ్రామానికి చెందిన వెంకటేష్ నారాయణపేట లోని ఓ ప్రైవేట్ సంస్థలో హౌసింగ్ లోన్ డబ్బులు చెల్లించడానికి తన వెంట మూడు లక్షల రూపాయలు కారు నెంబర్ టిఎస్ 34 5670లో తీసుకొని రావడం జరిగింది. తన సేవింగ్ బ్యాంక్ అకౌంట్ నుండి చెల్లించదామని ప్రైవేట్ బ్యాంకు దగ్గరికి వెళ్ళాడు కానీ తన బ్యాంకు ఖాతా ఉపయోగంలో లేదని చెప్పడంతో తిరిగి ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థ దగ్గరికి కారులో వచ్చి సరాఫ్ బజార్ దగ్గర ఉన్న ఓ బంగారం దుకాణం ముందు కారు నిలిపి ప్రవేట్ ఫైనన్స్ సంస్థ మేనేజర్‌ని కలవడానికి వెళ్ళాడు. అప్పటికే కాచుకొని ఉన్న దొంగలు కారు ముందు కిటికీ అద్దాన్ని పగులగొట్టి, ముందు సీటులో ఉన్న బ్యాగ్‌ని తీసుకుని ద్విచక్ర వాహనంపై పారిపోయినట్లు నిందితుడు కేవలం 10 సెకన్లలో కూత పెట్టు సమయంలోనే కారు అద్దాలు పగలగొట్టి చోరీకి పాల్పడి పరారయ్యాడని సంఘటనను చూసిన వాళ్ళు అంటున్నారు. బాధితుడు వెంటనే పోలీసులకి సమాచారం అందించడంతో ఘటన స్థలానికి పేట ఎస్ఐ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో చేరుకొని దర్యాప్తు చేస్తు చుట్టుపక్కల షాపుల్లో మెయిన్ రోడ్ సర్కిల్లో ఉన్నటువంటి సిసి ఫుటేజ్ ని పరిశీలించారు. ఈ ఘటన జరగక ముందు దుండగుడు ఓ బంగారు షాప్ లో వెండి వస్తువులు కొనడానికి వచ్చినట్లు నటించాడని తెలుస్తుంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## జిల్లాలో నిర్మిస్తున్నా నూతన రూరల్ పోలీస్ స్టేషన్‌లను పరిశీలించిన ఎస్పీ





**నారాయణపేట, మేజర్ న్యూస్:** గురువారం మధ్యాహ్నం ధన్వాడ నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని అలాగే నారాయణపేట నూతన రూరల్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తన సిబ్బందితో వెళ్లి స్వయంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులు వేగవంతంగా చేయాలని సూచించారు. ఎస్‌హెచ్ఓ గది, పోలీసుల విశ్రాంతి గది, రిసెప్షన్, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఫిర్యాదుదారులకు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, పోలీస్ స్టేషన్ల ఫినిషింగ్ వర్క్ త్వరగా కంప్లీట్ చేయాలని కాంట్రాక్టర్ కు, పోలీసు అధికారులకు ఆదేశించారు. ఎస్పీ తో పాటు మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి, ధన్వాడ ఎస్సై రమేష్, రూరల్ ఎస్సై కృష్ణ దేవ్ తదితరులు ఉన్నారు.

## పిఏసిఎస్ గోదాంలో అందుబాటులో ఉన్న ఎరువులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పిఏసిఎస్ గోదాంలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి తెలిపారు. గురువారం పిఏసిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి, ఊరుకొండ మండలాలలో యాసంగి సీజన్ లో 1386మంది రైతులనుండి 97,038 క్వింటాళ్ల వరిదాన్యం కొనుగోలు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు, అదేవిధంగా యూరియా 266 రూపాయల50పైసలు ధరతో 937బస్తాలు,1680రూపాయల ధరతో 28.28.0కాంప్లెక్స్ ఎరువులు 280 బస్తాలు, 20.20.0.13 ఎరువులు 1130రూపాయల ధర తో 560 బస్తాలు అందుబాటులో ఉన్నాయని జనార్దన్ రెడ్డి తెలిపారు, పిఏసిఎస్ లో జూలై నెల నుండి గోల్డ్ లోన్స్, లాకర్ సదుపాయం కూడా ప్రారంభించడం జరుగుతున్నదని చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు, ఈ సమావేశంలో వైస్ చైర్మన్ శ్యామ్, డైరెక్టర్లు రాము నాయక్, వెంకటయ్య, సీఈవో వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడుగా ఏర్పుల నాగరాజు



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రం, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోనీ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో జరిగిన సమావేశంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటీ శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశానుసారం ఆర్‌టిఐపిసి రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ముదిరాజ్ అధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులుగా ఏర్పుల నాగరాజు ని, అలాగే మహబూబ్ నగర్ అసెంబ్లీ ఇంచార్జీ పి.రాజుని నియమించి, నియామక పత్రం ఇవ్వడం జరిగింది. సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ మహబూబ్నగర్ జిల్లాలో అన్ని అసెంబ్లీ , మండల కమిటీలు వేసి యువకులను చట్టాల పరంగా అవగాహన కలిగి కల్పించి, వాళ్లలో చైతన్యం కలిగించి, ప్రశ్నించే వ్యక్తులుగా తయారుచేసి సమాజంలో అన్యాయం నీ, అవినీతిని నిర్మూలించడమే సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ పనిచేస్తుందని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర సమాచార కమిషన్ కార్యాలయంలో గత మూడేళ్ల క్రితం నుంచి కమిషనర్‌ల పదవి విరమణ అయినప్పటికీ వారి స్థానంలో కొత్తవారిని నియమించకపోవడం వలన కొన్ని వేల దరఖాస్తులు గల అప్పీల్లు పెండింగ్లో ఉన్నాయి. కావున తక్షణమే కమిషనర్లను నియమించి, పాలనలో పారదర్శకత రావడం వలన అవినీతినీ అరికట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సంద వెంకటేష్ తదితరులు ఆర్టిఐపిసి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాల స్థలదాతకు విద్యా దాత పురస్కారం అందుకున్న డి.ఆర్.శ్రీధర్



**ధరూర్ మేజర్ న్యూస్** మండలకేంద్రంలో జిల్లా ప్రాథమిక పాఠశాల కోసం డి.ఆర్.కుటుంబ సభ్యులు 30 సంవత్సరాల క్రితం స్థలమును పాఠశాల ఏర్పాటు కోసం ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో ఎవరైనా విద్యాభివృద్ధికి మరియు పాఠశాలల అభివృద్ధికి అలాగే విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తో పాటు అందించే వారికి వందేమాతరం ఫౌండేషన్ హైదరాబాద్ వారు ప్రతిష్టాత్మకంగా అందించే విద్యా దాత పురస్కారాని ధరూర్ మండల కేంద్రానికి చెందిన డి.ఆర్. శ్రీధర్ హైదరాబాదులో అందుకోవడం జరిగింది. విద్యాలయ పురస్కారం లోక్ సత్తా పార్టీ అధ్యక్షుడు మాజీ ఐఏఎస్ ఆఫీసర్ జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.

## ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రానికి చెందిన వంశీని ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభంపై నుండి కింద పడి అనారోగ్యానికి గురైన విషయాన్ని తెలుసుకొని ఎమ్మెల్యే మెగా రెడ్డి పరామర్శించారు విద్యుత్ స్తంభం పై నుండి కింద పడడంతో రెండు చేతులు మణికట్టు వద్ద విరిగిపోయాయని బాధితు డు తెలిపారు వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యులచే పరీక్షలు చేయించుకోవాలని అందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తానని ఎమ్మెల్యే ఆ కుటుంబానికి భరోసా కల్పించారు ఆర్థిక సాయం అంద చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు సత్య శిలారెడ్డి శివన్న శేఖర్ యాదవ్ వెంకటయ్య రేవల్లి పర్వతాలు తదితరులున్నారు

# తండాలలో చౌక ధర దుకాణాన్ని ఏర్పాటు చేయాలి

### - బిజెపి గిరిజన మోర్చా మండల అధ్యక్షులు నరేష్ నాయక్



**మిడ్జిల్ మేజన్ న్యూస్ :** తండాలలో చౌక ధర దుకాణాలను ఏర్పాటు చేయాలని బిజెపి గిరిజన మోర్చా మండల అధ్యక్షులు నరేష్ నాయక్ అన్నారు గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండాలను గ్రామపంచాయతీలుగా చేయడం గ్రామపంచాయతీలలో చౌక ధర దుకాణాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రేషన్ షాప్ సరుకులనుతాండావాసులు తీసుకోవాలంటే ఐదారు కిలోమీటర్లు నడుచుకుంటూ పాత గ్రామపంచాయతీ లో తీసుకోవడం జరగడం ద్వారా తండవాసులు మహిళలు ఇబ్బందులకు గురికావడం జరుగుతుంది కాబట్టి ప్రభుత్వం తక్షణమే రేషన్ డీలర్లను గ్రామపంచాయతీ ఏర్పాటుచేసిన తండావాసులకు రేషన్ డీలర్ ను ఇవ్వాలని చౌక ధర దుకాణం ఏర్పాటు చేయాలని తహసిల్దార్ రాజు నాయక్ కు నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు తహసిల్దార్ రాజు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు మల్లె తిరుపతి బిజెపి మండల అధ్యక్షులు నరేందర్ నాయకులు శ్రీను శంకర్ హనుమంతు శ్రీకాంత్ చంద్రశేఖర్ రమేష్ మల్లేష్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించిన ఆర్బిఐ సిఎఫ్ఎల్ కౌన్సిలర్





**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లాలోని లింగంపల్లి గ్రామంలో గురువారం ఆర్బిఐ బ్యాంకు, సిఎఫ్ఎల్ కౌన్సిలర్ అనసూయ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫోన్లో సైబర్ నేరగాళ్లు కేవైసీ చేయాలని లక్కీ లాటరీ బహుమతులు పొందారని ఓటిపి చెప్పాలంటూ పలు రకాలుగా ఫోన్లు చేస్తున్నారని అలాంటి వారి మాయ మాటలను నమ్మి మోసపోకూడదంటూ ఆమె వివరించారు. ఇలాంటి సైబర్ మోసగాళ్లతో అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. మహిళల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మహిళలకు ఆమె వివరించారు. అలాగే బ్యాంకులలో లావాదేవీలు ఎలా చేయాలో విధివిధానాలను సూచిక సలహాలని ఇచ్చారు. అలాగే ప్రతి ఒక్కరూ బీమా పథకంను సద్వినియోగం చేసుకోవాలని ఆమె మహిళలను సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సిఎఫ్ఎల్ కౌన్సిలర్ అనసూయ, మాజీ సర్పంచ్ బాలప్ప, సీనియర్ మేటి పరశురాం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ, ఆన్లైన్ నమోదు సవ్యంగా జరగాలి

### - జిల్లా వైద్య మరియు అరోగ్య శాఖ అధికారి డా.కె. సుధాకర్ లాల్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ మరియు ఆన్లైన్‌లో నమోదుపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు, పర్యవేక్షణా అధికారులు, ఎమ్. ఎల్.ఎచ్.పి.లు, ఏ.ఎన్.ఎమ్.లతోసమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా కె సుధాకర్ లాల్ మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ మరియు ఆన్లైన్ లో నమోదు లో ఎటువంటి పొరపాట్లు జరగొద్దని, మీ మీ ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ ల వారీగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు స్క్రీనింగ్ చేస్తూ వాటి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయాలని, ఆన్లైన్ లో దీర్ఘ కాలిక వ్యాధిగ్రస్తుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ మరియు ట్రీట్ మెంట్ ఆన్లైన్ నమోదులో ఎటువంటి నిర్లక్ష్యం ప్రదర్శించిన శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మీ ఆరోగ్య కేంద్రాల పరిధిలోని బిపి.షుగర్, క్యాన్సర్ తదితర దీర్ఘకాలిక వ్యాది గ్రస్తులకు నాణ్యమైన సేవలు అందించి మన జిల్లాను రాష్ట్రంలోనే ముందంజలో ఉంచాలని సూచించారు. డిప్యూటి డి.ఎమ్.ఎచ్. ఓ. డా. వెంకట దాస్, డా. భీమా నాయక్, ప్రోగ్రాం అధికారులు డా.రవికుమార్, డా. కృష్ణమోహన్, శ్రీనివాస్, నరసింహ, జిల్లాలోని అన్ని ప్రాథమిక అరోగ్య కేంద్రాల వైద్యులు, వైద్య అధికారులు, పర్యవేక్షణా అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కొనసాగిన మెగా సర్జికల్ క్యాంప్

### - విడతల వారీగా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ సర్జరీలు చేస్తాం - అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ





**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మెగా సర్జికల్ క్యాంప్ లో భాగంగా గురువారం ట్యూ బెక్టమి ఆపరేషన్ కోసం వచ్చిన వారికి ఆపరేషన్ చేయడం జరిగింది అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ఇప్పటివరకు 200 వందల మందికి ఆపరేషన్లు చేయడం జరిగిందని తెలిపారు మొత్తం సర్జికల్ క్యాంపు కోసం 1200 అప్లికేషన్స్ రావడం జరిగింది వాటిలో మేజర్ మైనర్ ఆపరేషన్లుగా విభజించి ఆపరేషన్లు మొదలు పెట్టడం జరిగిందని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ విడతల వారీగా కచ్చితంగా ఆపరేషన్లు చేస్తామని హామీ ఇచ్చారు ప్రజలు కూడా ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని కోరారు రానున్న రోజుల్లో ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు ఇలాంటి సర్జరీలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంత మొత్తంలో జరగడం ఇదే మొదటిసారని అన్నారు కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ ప్రభు. డాక్టర్ మహేష్ ఇతర వైద్య సిబ్బంది అధికారులు పాల్గొన్నారు

## నేడు జడ్.పి.సర్వ సభ్య సమావేశం

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** నేడు జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఉదయం 10.30 గంటలకు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరం లో నిర్వహించ నున్నట్లు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి రాఘవేంద్ర రావు ఒక ప్రకటన లో తెలిపారు.సమావేశం కు సభ్యులు,అధికారులు సకాలం లో హాజరు కావాలని ఆయన ఈ ప్రకటన లో తెలిపారు

## మిషన్ భగీరథ ఇంటింటి సర్వే చేస్తున్న పంచాయతీ సిబ్బంది



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు గ్రామ పంచాయతీలు తమ సిబ్బందితో మిషన్ భగీరథ ఆప్‌లో ఇంటింటి సర్వే చేస్తున్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో చేపట్టిన సర్వేలో భాగంగా ఇంటింటా తిరిగి ఆ కుటుంబ సభ్యుల వివరాలు ఆ కుటుంబానికి కావాల్సిన సదుపాయాల గురించి సంక్షేమ పథకాలను సద్వినియోగం గురించి వివరాలు సేకరణ చేసిఆప్‌లో నమోదు చేసుకుని ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కారోబార్ లక్ష్మయ్య సిబ్బంది రమేష్ తదితరులు ఉన్నారు

## నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం : ఎమ్మెల్యే జిఎంఆర్



**కొత్తకోట. (చిన్నచింతకుంట) మేజర్ న్యూస్** ముఖ్యమంత్రి సహాయనిది నిరుపేదలకు గొప్ప వరం.లాంటిదని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు గురువారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన జె. శ్యామ్ హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో వైద్యం కోసం సీఎం సహాయనిధి ద్వారా రూ 90, 000వేల రూపాయల %ూజ% కాపీని దేవం కద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి.మధుసూధన్‌రెడ్డిఅందజేశారు. ఎస్సీ రాష్ట్ర నాయకులుప్రశాంత్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే




**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని రాంపూర్ గేట్ సమీపంలో కస్తూర్బా గాంధీ గురుకుల స్కూల్‌కి ఎమ్మెల్యే వాటి శ్రీహరి స్థలాన్ని పరిశీలించడం జరిగింది. మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని నర్వ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగింది. ఆస్పత్రిలో అన్ని రకాల వసతుల గురించి డ్యూటీలో ఉన్న డాక్టర్ని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి లోని వార్డులను పరిశీలించారు అక్కడ ఉన్నటువంటి సిబ్బందిని డాక్టర్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందికి తెలిపారు. అదేవిధంగా ఆసుపత్రికి సంబంధించిన సమస్యలు ఉంటే తన దృష్టికి తెలపాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా జడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, నర్వ మండల అధ్యక్షులు టీవీఎస్ చిన్నయ్య సాగర్, ఉపాధ్యక్షులు శరణప్ప, కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి బీసం రవికుమార్, వివేక వర్ధన్ రెడ్డి, అయ్యప్ప రెడ్డి, అయ్యన్న మహేష్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి నిరంజన్‌రెడ్డి





**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేయనున్న నవీన్ రెడ్డికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు. బి.ఆర్.ఎస్ పార్టీ తరుపున స్థానిక సంస్థల ఎం.ఎల్.సిగా ఎన్నికైన నవీన్ రెడ్డి గురువారం శాసనమండలిలో చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల బలోపేతం వల్లనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. కష్టకాలంలో పార్టీ గెలుపుకోసం కృషి చేసిన జడ్పీటీసీ, ఎంపీటీసీ, కౌన్సిలర్స్ ,పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపులో కీలకపాత్ర పోషించిన నిరంజన్ రెడ్డి ని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ ప్రమాణ స్వీకారానికి ఎం.ఎల్. ఎ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఎం. ఎల్.సి చల్లా వెంకట్రామిరెడ్డి, మాజీ ఎం.పి రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎం ఎల్ ఎ లు అంజయ్య యాదవ్ , ఆల వెంకటేశ్వర రెడ్డి, అభిలాష్ రావు పాల్గొని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని అభినందించారు.

## అసంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్ పై శిక్షణ





**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** అసంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్ పై ఏఎన్ఎం లకు ఎం ఎల్ హెచ్ పి లకు సూపర్వైజర్లకు డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చినట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ పేర్కొన్నారు. గురువారం జిల్లా వైద్యాధికారి ఆధ్వర్యంలో జిల్లా ఎన్సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రామచంద్ర రావు జిల్లా పరిధిలోని వీపనగండ్ల, పానగల్, కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పి, సూపర్వైజర్లకు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు అసంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్ పై రీఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ మాట్లాడుతూ జిల్లాలో 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరి ఆరోగ్య సమాచారం సేకరించి, వారి ఆబా కార్డ్ జనరేట్ చేసి వారిని స్క్రీనింగ్ చేసి, హైపర్ టెన్షన్, డయాబెటిస్, క్యాన్సర్ కేసులను గుర్తించి వారిని ప్రతినెల ఫాలోఅప్ చేసి మందులు ఉచితంగా ఇవ్వాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్ కొండ, అశోక్ జిల్లా ఎన్సిడి డాటా ఎంట్రీ ఆపరేటర్, ఆయా మండలాల ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య హెచ్ ఎం సి వి రావు





**పెంట్లవెల్లి మేజర్ న్యూస్ :** పెంట్లవెల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యందు హెచ్ ఎం సివి రావు మరియు ఉపాధ్యాయులు వి దా ్య ం ్ ధ ల క ్ ం పాఠ్యపుస్తకములు ,నోటు పుస్తకములు మరియు ఏక రూప దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేశారు. హెచ్ ఎం సి వి రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య వుంది అన్నారు. 2024 అకడమిక్ సం.లో 10 వ తరగతి లో విద్యార్థులు మంచి మార్కులు సాధించారు.ప్రభుత్వ అధికారులు మరియు ప్రజా ప్రతినిధుల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం సి వి రావు ఉపాధ్యాయులు జగన్మోహన్ రెడ్డి ,నరసింహ ,శ్రీనివాసులు,మధుసూదన్ శర్మ , శ్రీధర్,స్వప్న, ప్రభావతి,భాగ్యమ్మ , అల్వాల అర్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## గుడ్డెందొడ్డి రిజర్వాయర్ నుంచి సాగునీటిని విడుదల చేసిన జెడ్పి చైర్ పర్సన్ సరిత





**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువన కురుస్తున్న వర్షాలకు వస్తున్న వరదకు జూరాల ప్రాజెక్టు క్రింద నిర్మించిన నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలోని గుడ్డెందొడ్డి రిజర్వాయర్ నుంచి జెడ్పి చైర్ పర్సన్,సరితమ్మ నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ నడిగడ్డ వరప్రదాయినిగా నెట్టెంపాడు ప్రాజెక్టుకు పేరుందని. గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలకు ప్రాణధారగా నిలిచిందని. ఎత్తిపోతల పరిధిలో గుడ్డెందొడ్డి ర్యాలంపాడుతో పాటు ఆరు రిజర్వాయర్లు సాగునీటితో నింపి రైతులకు సాగుకు అనుకూలం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయడమే లక్ష్యంగా పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాలు వెంకట్ రెడ్డి,మధుసూదన్ బాబు,అల్వాల రాజశేఖర్ రెడ్డి, చిన్నపాడు మాజీ సర్పంచ్ ఆంజనేయులు, గుడ్డెందొడ్డి ఎంపిటిసి సహదేవుడు,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,డిఆర్.శ్రీధర్, గుడ్డెందొడ్డి నర్సింహులు, ఉప్పేరు సుభాష్,ధరూర్ కుర్వ శ్రీనివాసులు, చింతరేవుల సురేష్, వానపల్లే ఎంపిటిసి ప్రహ్లాద ,ఇసుక పరుశ తదితరులు ఉన్నారు..

## విద్యుత్ అంతరాయానికి సహాకరించాలి : నవాబ్ పేట ఏఈ



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగదారులకు తెలియజేయడ ేమేమనగా తేదీ 14/06/2024 శుక్రవారం రోజు ఉదయం 10 నుండి 01=00వరకు 33కేవీ పోలేపల్లి ఫీడర్ లో మరమ్మత్తులు జరుగును. కావున ఈ ఫిడర్ పరిధిలో ఉండే కార్కొండ సబ్స్టేషన్ మరియు తీగలపల్లిలో గల గ్రామాలు అనగా కారుకొండ, రుద్రారం, కాకర్లపడ్,సిద్దోటమ్ మరియు తీగలపల్లీ గ్రామాలకు 10:00 నుండి1:00 వరకు విద్యుత్ విద్యుత్ అంతరాయం ఉంటుంది.అలాగే కుచూర్ సుబస్టేషన్ మరియు ఇప్పటూరు సబస్టేషన్ పరిధిలో ఉండే కుచుర్, దొడ్డిపల్లి, హన్మాసనపల్లి, ఇప్పటూర్ ,మల్లారెడ్డిపల్లి, చెన్నారెడ్డిపల్లి, కరూర్ మరియు గోవోనిపల్లి గ్రామాలు మద్యాహ్నం 2:00 నుండి 5:00 వరకు విద్యుత్ అంతరాయం కలుగును కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించాలని కోరారు.

## సాఫీగా సాగిన సర్వసభ్య సమావేశం




**పెంట్లవెల్లి, మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం మండల ఎంపీపీ ఉమామహేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ సర్వసభ సమావేశానికి స్థానిక ఎమ్మార్వో హాజరయ్యారు,ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు వారి నివేదికను చదివి సభకు వినిపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఉమామహేశ్వరి మాట్లాడుతూ, మండల ప్రజలకు ప్రభుత్వం నుండి వస్తున్న సంక్షేమ పథకాలను అందించడంలో అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు మోటివేషన్ చేసుకుంటూ ముందుండాలని, అలాగే వివిధ శాఖలకు చెందిన అధికారులు వారి వారి శాఖలకు సంబంధించిన పనులను నిర్లక్ష్యం చేయకుండా మండల అభివృద్ధి కోసం పాటుపడాలని, ఆ శాఖల అధికారులకు ఆమె సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ విజయరామరావు, వైస్ ఎంపీపీ భీమ్ రెడ్డి, మతిన్, ఎంపీడీవో ప్రసన్నకుమారి, ఎం ఆర్ ఓ హిమబిందు ,ఏపీవో మోహన్ కృష్ణ, వివిధ శాఖల వారి హాజరైన అధికారులు, హాజరయ్యారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న స్పెషల్ అధికారి చిన్నహుసెన్ యాదవ్



**చారకొండ, మేజర్ న్యూస్ :** వర్షకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మర్రిపల్లి స్పెషల్ అధికారి చిన్నహుసేన్ యాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని మర్రిపల్లిలో వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్థులకు చిన్నహుసేన్ యాదవ్ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షకాలంలో తాగునీటిని వేడిచేసి తాగాలని గ్రామస్థులకు సూచించారు. ఇండ్ల ముందర నీళ్లు నిల్వలు వుండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వ్యక్తిగత శు భ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని అన్నారు. వైద్యసిబ్బంది ప్రజలు అందుబాటులో ఉండి సేవలు అందించాలని అన్నారు. మురుగు కాల్వలపై పంచాయతీ సిబ్బంది బ్లీచింగ్ పౌడర్ ప్రతి రోజు చల్లాలని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 4361.66 కోట్ల వార్షిక రుణ ప్రణాళికను ఆమోదించిన జిల్లా సమీక్ష కమిటీ





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా అభివృద్ధికి 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 4361.66 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక కమిటీ ద్వారా ఆమోదించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన బ్యాంకర్ల జిల్లా స్థాయి సంప్రదింపులు, జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన రుణ ప్రణాళికను కమిటీ ఆమోదించినది. గత సంవత్సరం 2368.04 వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాన్ని సాధించగా ఈ సంవత్సరం మరో 1993.62 కోట్లు అదనంగా కలిపి 4361.66 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. ఇందులో ప్రాధాన్యత రంగాలకు 3961.06 కోట్లు కేటాయించడం జరిగింది. వనపర్తి జిల్లా వ్యవసాయ రంగం పై అధికంగా ఆధారపడి ఉన్నందున వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ 3454.95 కోట్లు అనగా 79.21 శాతం కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇందులో పంట రుణాలకు 2461.02 కోట్లు, వ్యవసాయ టర్మ్ లోన్ కింద 571.80 కోట్లు, మౌళిక సదుపాయాల కల్పనలో 96.01, అనుబంధ కార్యకలాపాలకు రూ. 326.12 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. యం.ఎస్.యం.ఈ సెక్టార్ కింద రూ. 353.84 కోట్లు రుణాలు ఇవ్వనున్నారు. ఇతర ప్రాముఖ్యత కలిగిన సెక్టార్ కు 152.27 కోట్లు కేటాయించగా ఇందులో విద్యా రుణాలు 22.95 కోట్లు, గృహ నిర్మాణాలకు రూ. 112 కోట్లు కేటాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు ఈ రుణ ప్రణాళిక ప్రకారం లక్ష్యాలను చేరుకోవాలని, జిల్లాలో మంచి వర్షాలు కురుస్తున్నాయనీ, రైతులకు ఉదారంగా రుణాలు అందించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలన్నారు. గ్రామీణ స్థాయిలో రైతులకు ఆర్థిక లావాదేవీల పై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. రైతులు పంట రుణాలు రెన్యువల్ చేసుకోలేక చాల నష్టపోతున్నారని అన్నారు. రైతు వేదికలను ఉపయోగించుకొని, వ్యవసాయ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఫైనాన్షియల్ లిటరసీ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. క్రాప్ లోన్ మంజూరు కొరకు గ్రామ గ్రామస్థాయిలో మేళా నిర్వహించాలని సూచించారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు ఉదారంగా రుణాలు అందించి వారి ఆర్థిక స్వావలంబనకు నిబద్ధతతో కృషి చేయాలని సూచించారు.




ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు బ్యాంకర్లు తమవంతు సహకారం అందించి జిల్లా అభివృద్ధిలో అన్ని బ్యాంకులు సమానంగా భాగస్వాములు కావాలని సూచించారు. గత రబీ సీజన్ లో సాగు నీటి లభ్యత సక్రమంగా లేకపోవడం చేత లక్ష్యం మేరకు పంటలు పండించలేకపోయామని, వానాకాలంలో రైతులకు బ్యాంకు ద్వారా పూర్తి సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం రైతు రుణ మాఫీ కి త్వరలోనే క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేయబోతుందని, రుణమాఫీ కాగానే బ్యాంకులకు రైతు రుణ బకాయలు జమ అవుతాయన్నారు . జిల్లాలో ఆహార శుద్ధి కేంద్రాల ఏర్పాటుకు రైతులను ప్రోత్సహించి అందుకు సరిపడ రుణాలు అందించాలని సూచించారు. మామిడిమాడ లో బ్యాంకింగ్ సేవలు నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో పాల ఉత్పత్తి పెంచేందుకు రైతులకు రుణాలు అందించాలని కోరారు. జిల్లాలో పాల ఉత్పత్తికి ఎన్నో అవకాశాలు ఉన్నా జిల్లా ప్రజల అవసరాలకు ఇతర రాష్ట్రాల నుండి తెప్పించుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. పాల డైరీని అభివృద్ధి చేసే విధంగా రైతులకు రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని సూచించారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకునేందుకు ఉదారంగా రుణాలు మంజూరు చేయాలని, ఏమైనా సాంకేతిక ఇబ్బందులు వస్తె జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు రావాలని బ్యాంకర్లను సూచించారు. పాల ఉత్పత్తి దారులతో సమావేశం నిర్వహించి వారికి ఉన్న ఇబ్బందులను తెలుకొని జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఆహార శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు రైతులకు అవగాహన కల్పించి రుణాలు మంజూరు చేసి ప్రోత్సహించాలని తెలియజేశారు. ఈ సమావేశానికి లీడ్ బ్యాంక్ మేనేజర్ అమోల్ పవార్ కన్వీనర్ గా వ్యవహరించగా ఆర్.బి. ఐ నుండి ఎల్.డి. ఓ పల్లవి, నాబార్డ్ ఏ.జి.యం. మనోహర్ రెడ్డి, కే.వి.కే. సైటిస్ట్ దాదాసాహెబ్ ఖోగారే, యునియన్ బ్యాంక్ డిప్యూటీ రీజినల్ హెడ్ శ్రీనివాస్ మూర్తి, ఎస్.బి. ఐ ఎ.జి.యం , అన్ని బ్యాంకుల మేనేజర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హలో కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూలును ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్




**కొత్తకోట.(చిన్న చింతకుంట)మేజర్ న్యూస్ :** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో హలో కిడ్స్ ఇంటర్ నేషనల్ స్కూల్ ను దేవరకద్ర ఎమ్మెల్యే జి . మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు పాఠశాల యాజమాన్యానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఎంఎల్ఏ మదనపురం మండలం కొత్తపల్లి గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కురుమూర్తి దేవస్థాన మాజీ చైర్మన్ జనంపల్లి శ్రీనివాస్ రెడ్డి తండ్రి జనంపల్లి మధుసూదన్ రెడ్డి దశదినకర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించారు ఎమ్మెల్యే తోపాటు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ధరణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:**ప్రజలకు సంబంధిం చిన దరఖాస్తులు అత్యంత ప్రాధాన్యత నిచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వెబెక్స్ సమావేశం నిర్వహించి ధరణి పెండింగ్ దరఖాస్తులు,మీ సేవ ,ప్రజా వాణి, ఇసుక పెనాల్టీలు, డబుల్ బెడ్ రూం గృహ ల కేటాయింపు తదితర అంశాలపై సమీక్షించి సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పోర్టల్ ద్వారా పెండింగ్ దరఖాస్తులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు,అర్.డి. ఓ.లు,తహాశీల్దార్ లు అవసరమైతే ఎక్కువ సమయం కేటాయించి ముఖ్యంగా పాత దరఖాస్తులు పెండింగ్ లో ఉంటే త్వరి తంగా పరిష్కారం చేయాలని %అ%ఆదేశించారు. దరఖాస్తులు తిరస్కారం చేయకుండా పరిశీలించి మెరిట్ ఆధారంగా పరిష్కరించాలని అన్నారు.తహాశీల్దార్ లు క్షేత్ర స్థాయి లో సర్వే వెరిఫికేషన్ చేసి ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయాలని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులు మండలంల వారీగా సమీక్షించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఇసుక పెనాల్టీలు పై సూచనలు చేశారు. ఈ సమావేశంలో అర్.డి.ఓ. నవీన్, గనులు, భూగర్భ శాఖ ఏ.డి.సంజయ్ తదితరులు ఉన్నారు.

# నేడు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో రక్త దాన శిభిరం

**పాలమూరు మేజర్‌న్యూస్:** నేడు అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పాత పాలమూరు కమ్యూనిటి హాల్ దగ్గర రక్త దాన శిభిరం ఏర్పాటు చేశామని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జీవన్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. "రక్తదాతలకు కృతజ్ఞతలు" అనే నినాదంతో జరుగుతున్న కార్యక్రమంలో యువత పాల్గొని రక్త దానం చేయాలని కోరారు. ప్రభుత్య జనరల్ ఆసుపత్రి లో చికిత్స కోసం వచ్చే బాధితులకు రక్త దానం ఉపయోగ పడుతుందన్నారు. శస్త్రచికిత్స లేదా గాయం కారణంగా కోల్పోయిన రక్తాన్ని భర్తీ చేయడంలో మార్పిడి సహాయపడుతుందని తెలిపారు.రక్తాన్ని సరిగ్గా తయారు చేయకుండా, నిరోధించే రుగ్మతలతో బాధపడుతున్న వ్యక్తులకు (తల సేమియా, హిమోఫిలియా) కూడా మార్పిడి సహాయపడుతుందని ప్రజలందరు ముందుకు వచ్చి రక్త దానం చేయాలనీ కోరారు. రక్తదానం వల్ల దాత బరువు తగ్గడానికి ఉపయోగపడ్తుందని, రోగనిరోధక శక్తి పెరుగుతుందని, గుండె జబ్బుల ప్రమాదం తగగ్గుతుందని, క్యాన్సర్ రాదని తెలిపారు. 45 కిలోల పైగా బరువుండి,18 నుండి 60 ఏండ్ల వయసు కల్గిన వారంతా రక్త దానం చేయవచ్చని ప్రకటన లో పేర్కొన్నారు.

# ఉద్యమ నాయకుడిపై అవిశ్వాస తీర్మానం పెట్టడం కాంగ్రెస్ నైతిక చర్య

- బీసీ బిడ్డను పదవి నుండి దింపి ఉన్నత వర్గానికి కట్టపెట్టడం సమంజసం కాదు
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు





**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీ నీచమైన సంస్కృతిని అవలంబిస్తుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. నిన్న అచ్చంపేట మున్సిపల్ ఛైర్మన్ నరసింహ గౌడ్ పై అవిశ్వాస తీర్మానం పెట్టడాన్ని నిరసిస్తూ గురువారం లింగాల చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యమ నాయకుడు, అచ్చంపేట మున్సిపల్ ఛైర్మన్ నరసింహ గౌడ్ పై అవిశ్వాస తీర్మానం పెట్టడం కాంగ్రెస్ నైతిక చర్య అని, ఒక బీసీ బిడ్డను ఛైర్మెన్ పదవి నుండి దింపి ఉన్నత వర్గానికి చెందిన నాయకుడికి కట్టపెట్టడం సమంజసం కాదని మండిపడ్డారు కాంగ్రెస్ పార్టీ గెలిచిన నాటినుండి అచ్చంపేట నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు వారిపై దాడులు చేస్తున్నారని ధ్వజమెత్తారు అవిశ్వాస తీర్మానం పెడితే పెట్టారు కానీ ఛైర్మన్ పీఠాన్ని మాత్రం అగ్ర కులాలకు కాకుండా, అణగారిన వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు రమేష్ రావు, కుత్బుద్దీన్, జెడ్పీటీసీ రాంబాబు.పార్టీ సీనియర్ నాయకులు కేటి తిరుపతయ్య, చెన్నకేశవులు, చారకొండ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్, నాయకులు అమీనొద్దీన్, శంకర్ మాదిగ, గంట్ల సురేష్, బొడ్యానాయక్, వెంకటయ్య, కొర్ర వంశీనాయక్, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి

- 70 లక్షల నిధులతో మూడు అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన
- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ





**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 70 లక్షల నిధులతో మూడు అదనపు గదుల నిర్మాణానికి గురువారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రభువర్ధన్ రెడ్డి అధ్యక్షతన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రానున్న రోజుల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు మహిళలు అన్ని రంగాల్లో రాణించే విధంగా ఆడపిల్లల చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం విద్యార్థులు పార్టీ నాయకులు అడ్వకేట్ రాజేందర్. గార్లపాటి శ్రీనివాసులు. విష్ణువర్ధన్ రెడ్డి.కార్యకర్తలు పాల్గొన్నారు

# రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పిచైర్ పర్సన్ సరిత





**గద్వాల మేజర్‌న్యూస్:** గద్వాల పట్టణంలోని 7వ వార్డ్ దౌదర్ పల్లి మాజీ సర్పంచ్ నాగరాజు 9వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు టీఎన్ఆర్ జగదీష్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకలో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత మరియు మున్సిపల్ ఛైర్మన్ బి.ఎస్.కేశవ్ నాగరాజు చిత్రపటాన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమం అతిథుల చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దౌదర్ పల్లి గ్రామ సర్పంచ్‌గా ఉండి గ్రామ అభివృద్ధి కోసం పాటుపడిన వ్యక్తి, స్వార్ధం లేని సామాజిక కులాలను కలుపుకొని ప్రజాదరణ పొందిన నాయకుడు మన మధ్యలో లేకపోయినా వారి జ్ఞాపకాలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి కుటుంబ సభ్యులు, అభిమానులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం ఎంతోమంది ప్రాణాల్ని కాపాడుతుందని, ఇలాంటి కార్యక్రమాలతో పాటు సమాజ మార్పులో క్రియాశీలకంగా పని చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు సతీమణి జయమ్మ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,మహ్మద్ ఇసాక్, కౌన్సిలర్లు కబీర్ దాస్ అనిత నర్సింహులు, టి.శ్రీనివాసులు, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, మహిముద్, కొటేష్, జయకృష్ణ, చేపల చిన్న, మనోజ్, నంబర్ నర్సింహులు, దౌలన్న, కుర్వ శ్రీనివాసులు, దడవాయి నర్సింహులు, బిల్డర్ రామకృష్ణ, నాగరాజు, మ్యదం రామకృష్ణ,ఉప్పేరు సుభాష్, కబడ్డీ కృష్ణ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘణపురం, ఏదుల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9948271112, 7702532903